ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సాంకేతికత వేగంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో యువత ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు.

2. భారత్ ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.

3. మోటారు వాహన ప్రమాద నష్టపరిహార దావాల ప్రక్రియను వేగవంతం చేయడానికి 4 డేటాబేస్‌లను అనుసంధానించాలని సుప్రీంకోర్టు - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

4. శాశ్వత లేబర్ సర్టిఫికేషన్ PERM కార్యక్రమానికి సంబంధించి అమెరికా ప్రకటించిన చర్యలు ఇరు దేశాల ఉమ్మడి ఆకాంక్షలకు అనుగుణంగా లేవని భారత్ పేర్కొంది.

----------------------------

**PM - WORLDSKILLS COMPETITION**

సాంకేతికత వేగంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో యువత ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా మారాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో 'వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్, షాంఘై 2026'లో పాల్గొన్న టీమ్ ఇండియా ప్రతినిధులతో సంభాషిస్తూ... ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు వారిని అభినందించారు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు తగినట్లుగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, తమ

అనుభవాలు, సలహాలతో దేశ నైపుణ్య శిక్షణ వ్యవస్థను మెరుగుపరచడంలో తోడ్పడాలని కోరారు. అలాగే వారు నైపుణ్య అభివృద్ధికి రాయబారులుగా మారాలని పిలుపునిచ్చారు. నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం వెనక ఉన్న ఉద్దేశాన్ని ఆయన వివరించారు. ఐఐటీలు, IIMల తో సమానంగా నైపుణ్య శిక్షణ సంస్థల ప్రాముఖ్యత కూడా ఉంటుందని పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణ వ్యవస్థను మరింత మెరుగుపరచడంలో ప్రభుత్వానికి సహాయపడేందుకు తమ అనుభవాలను, సలహాలను పంచుకోవాలని యువతను కోరారు.

**NSD**

**----------------------------**

**SCINDIA - STARLINK LICENCE**

భారత్ ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అలాగే స్టార్‌లింక్ లైసెన్స్ విషయంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న వైఖరిని ఆయన విమర్శించారు. స్టార్‌లింక్, జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్, యూటెల్‌శాట్ వన్‌వెబ్ అనే మూడు కంపెనీలు సాట్‌కామ్ లైసెన్స్ లను పొందాయని ఆయన తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 10వ ఎడిషన్ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026' సదస్సులో మాట్లాడుతూ సింధియా.... విధానపరమైన మార్గదర్శకాలు ఖరారైన తర్వాత, రాబడి పంపకం పద్ధతిలో కంపెనీలకు స్పెక్ట్రమ్‌ను కేటాయించనున్నట్లు వెల్లడించారు. నిర్దేశిత భద్రతా నిబంధనలు, ఇతర నియంత్రణ అవసరాలను వ్యక్తిగతంగా పూర్తి చేసిన తర్వాతే సాట్‌కామ్ ఆపరేటర్లు సేవలను ప్రారంభించడానికి అనుమతిస్తామని ఆయన చెప్పారు. కస్టమర్లకు రకరకాల సేవలు అందించడమే ప్రభుత్వ బాధ్యత అని, స్వేచ్ఛా మార్కెట్లో తమకు నచ్చిన వాటిని ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారులదేనని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**----------------------------**

## HEALTH SECRETARY-CONF

దేశంలో బలమైన పరిశోధనా సంస్కృతికి డిజిటల్ ఆరోగ్య వనరులు అత్యంత కీలకమైన సాధనాలని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ తెలిపారు. న్యూఢిల్లీలో డిజిటల్ ఆరోగ్య వనరులపై నిర్వహించిన 5వ జాతీయ శిక్షణా సదస్సులో ఆమె ప్రసంగించారు. జ్ఞానం, సమాచారాన్ని సులభంగా అందుబాటులోకి తేవడంలోనూ, వైద్య విద్య, పరిశోధన, ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడంలోనూ జాతీయ వైద్య గ్రంథాలయం పాత్ర ఎంతో కీలకమని పుణ్య సలిలా చెప్పారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లోని అన్ని వైద్య కళాశాలలకు డిజిటల్ వైద్య వనరులను విస్తరించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే, వివిధ సంస్థల మధ్య జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం ద్వారా, ఉత్తమ వైద్య గ్రంథాలయ పద్ధతులను అవలంబించడం ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తగిన మార్గదర్శకత్వం, మద్దతు అందించాల్సిన ప్రాముఖ్యత ఉందన్నారు.

**NSD**

----------------------------

## GIRIRAJ SINGH SURAT GUJARAT VISIT

కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈరోజు సూరత్‌లో జౌళి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపార ప్రముఖులు ఆయనకు వివిధ వినతిపత్రాలను సమర్పించారు. అలాగే దేశంలోని ప్రముఖ విస్కోస్ డిస్ట్రిబ్యూటర్లు, మార్కెట్ డెవలపర్‌ల డైరెక్టర్లతో కూడా మంత్రి సమావేశమయ్యారు. సాంకేతికతను ఒడిసిపట్టడం, ఉపాధి కల్పన, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి, గ్రామీణ ఉపాధి, భవిష్యత్తుపై ప్రధానంగా చర్చించారు.

**NSD**

----------------------------

## SC- INSURANCE

మోటారు వాహన ప్రమాద నష్టపరిహార దావాల ప్రక్రియను వేగవంతం చేయడానికి, అలాగే ప్రమాదాలు, వాహనాలు, బీమా రికార్డులను సులభంగా పంచుకోవడానికి వీలుగా వాహన్, సారథి, ఇ-డార్, ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డేటాబేస్‌లను నాలుగు వారాల్లోగా అనుసంధానించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ప్రమాద డేటాను ఎటువంటి ఆలస్యం లేకుండా ఇ-డార్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్రాలను కోరింది. ఈ అనుసంధానం వల్ల హిట్-అండ్-రన్ కేసులు, పిఎం-రాహత్ పథకం కూడా కవర్ అవుతాయి. దీని ద్వారా ముందస్తు ప్రమాద సమాచారం బీమా కంపెనీలకు చేరుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ల ద్వారా తమ నివేదికలను సమర్పించాలి. కాగా, కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించనందుకు గాను కొంతమంది బీమా కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లకు సుప్రీంకోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది.

**NSD**

**----------------------------**

**REV MEA - US PERM**

శాశ్వత లేబర్ సర్టిఫికేషన్ PERM కార్యక్రమానికి సంబంధించి అమెరికా ప్రకటించిన చర్యలు ఇరు దేశాల ఉమ్మడి ఆకాంక్షలకు అనుగుణంగా లేవని భారత్ పేర్కొంది. న్యూఢిల్లీలో ఈరోజు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ... టాలెంట్ మొబిలిటీ రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఎంతో విలువను చేకూరుస్తుందని చెప్పారు. ఇది భారతీయులకు అవకాశాలను సృష్టించడంతో పాటు, అత్యాధునిక ప్రతిభ, ఆవిష్కరణలు, పరిశోధనలు, ఉత్పాదకత, పోటీతత్వం, ఉద్యోగాల సృష్టిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా అమెరికా కంపెనీలకు కూడా సమానంగా ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. కొన్ని కంపెనీలను PERM కార్యక్రమం నుండి అమెరికా ప్రభుత్వం సస్పెండ్ చేయడం వల్ల, ఇప్పటికే ఉన్న H-1B వీసాల చెల్లుబాటుపై లేదా వీసా హోల్డర్లు, వారిపై ఆధారపడిన వారి హోదాపై నేరుగా ఎలాంటి ప్రభావం పడదని జైస్వాల్ తెలిపారు. అయితే,

ప్రభావితమైన కంపెనీలలో అర్హులతో ఉద్యోగుల శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్) ప్రక్రియపై ఈ నిర్ణయం కొంత ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు.

**Byte – Ranadheer jaiswal**

**NSD**

**----------------------------**

**MEA ADVISORY - SAUDI ARABIA**

సౌదీ అరేబియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేరకు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని రియాధ్‌లోని భారత రాయబార కార్యాలయం సూచిస్తూ, ఈ మేరకు ఒక హెచ్చరిక జారీ చేసింది. అక్కడ జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన వీడియోలను లేదా వార్తలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, ప్రచారం చేయడం వంటివి చేయవద్దని భారత పౌరులను కోరింది. ప్రవాసి భారతీయ సహాయతా కేంద్రానికి చెందిన 24 గంటల హెల్ప్‌లైన్ టోల్-ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

**NSD**

**----------------------------**

**IMD-WEATHER DAY**

కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో రేపటి వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కర్ణాటక, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. లక్షద్వీప్, బీహార్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో కూడా ఈ రోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, కొంకణ్, గోవా ప్రాంతాలలో రేపటి వరకు వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని పేర్కొంది.

**NSD**

----------------------------

**CRICKET-IND VS WI**

ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య రాంచీలో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్ లో టాస్ గెలిచిన వెస్టిండీస్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలి మ్యాచ్‌లో విజయం సాధించిన భారత్ ప్రస్తుతం 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

**NSD**

----------------------------

**BISHAL EP-I 09.10.2026**

**PM - WORLDSKILLS COMPETITION**

Prime Minister Narendra Modi today stressed the need for young people to continuously upgrade their skills and adapt to emerging technologies amid the rapid pace of technological advancements. He said this while interacting with the representatives of Team India at WorldSkills Competition, Shanghai 2026 at his residence in New Delhi. Congratulating them for representing India on the global stage, Mr Modi urged the participants to develop skills in line with the requirements of the international market and contribute to improving India's skill training ecosystem through their experiences and suggestions. He also urged them to become ambassadors of skill development. The Prime Minister further emphasised the need for coordinated efforts by youth, the Government and training institutions to establish India as a global hub of skilled human resources.

During the interaction, Mr Modi underscored that practical skills are as important as academic degrees. The Prime Minister also underlined the objective behind establishing a separate Ministry for Skill Development and said that the importance of skill training institutions is no less than IITs and IIMs. He encouraged the participants to share their experiences and suggestions with the Government to help improve India's skill training system.

During the interaction, the participants shared their experiences during the competition and expressed pride in representing their country at the world stage. The participants discussed adapting to new tools, software, technical systems and work processes during the international

competition. They also spoke about the work being done by the government towards skill development which is helping youth.

WorldSkills Shanghai 2026, the 48th WorldSkills Competition, was held from 22 to 27 September 2026 at the National Exhibition and Convention Center in Shanghai, China. Team India secured 10th position at the Competition, winning 6 Silver Medals and 20 Medals for Excellence. Team India was represented by its largest-ever contingent of 70 competitors participating across 63 skills.

**<><><>VISHNU/DIPENDRA 1641 HRS**

**BISHAL EP-I 09.10.2026**

**SCINDIA - STARLINK LICENCE**

Communication Minister Jyotiraditya Scindia has said that India does not allow a monopoly in any sector and criticised the Congress over its stance on Starlink's licence to operate in India. He said three companies namely Starlink, Jio Satellite Communications and Eutelsat OneWeb have secured satcom licences. Speaking at the 10th Edition of India Mobile Congress 2026 in New Delhi today, Mr Scindia said the government would assign spectrum to the companies on a revenue-sharing basis once the framework was decided. He stressed that satcom operators would be permitted to begin services only after individually fulfilling the stipulated security norms and other regulatory requirements. The Minister said that the government's job is to provide a bouquet of services to the customers and it is upto them to choose in a free market what they prefer.

(**Byte - Jyotiraditya Scindia)**

Communication Ministry said that India’s regulatory framework for satellite communication services is fair and non-discriminatory. Under the terms and conditions of license, every such licensee is required to demonstrate compliance with security conditions. This is aimed at ensuring that services provided meet various security requirements to ensure the safety of all users and their data.

**<><>DIPENDRA/ANAND/1550**

**BISHAL EP-I 09-10-2026**

**HEALTH SECRETARY-CONF**

Union Health Secretary Punya Salila Srivastava today said that digital health resources are vital enablers of a strong research culture in the

country. While addressing the 5th National Training-cum-Conference on the Digital Health Resources in New Delhi. Ms Srivastava highlighted the role of National Medical Library in facilitating access to knowledge and information and strengthening the foundations of medical education, research and healthcare delivery. She also called for expanding digital medical resources to all medical colleges, particularly in underserved areas. She also emphasised the importance of extending guidance and support to States and Union Territories by facilitating the exchange of knowledge and the adoption of good medical library practices across institutions.

**SAUMYA/PRIYA/1508HRS**

**BISHAL EP-I**
**09.10.2026**

**SC- INSURANCE**

The Supreme Court has ordered the Centre and states to interlink the VAHAN, SARATHI, eDAR and Insurance Information Bureau databases within four weeks. The move aims to speed up motor accident claim processing and ensure seamless sharing of accident, vehicle and insurance records. States have also been asked to upload accident data on the eDAR portal without delay.

The integration will cover hit-and-run cases and the PM-RAHAT scheme, allowing early accident alerts to reach insurance companies. The Centre and states must submit compliance reports through affidavits. The court also issued contempt notices to the chief executives of certain insurance companies for non-compliance with its earlier orders.

**<><><>PUNEET/IANS/1746**

**BISHAL EP I**
**9.10.26**

**REV MEA - US PERM**

India today stressed that the steps announced by the US regarding Permanent Labor Certification (PERM) programme do not advance the shared ambitions of both countries. Addressing media in New Delhi this afternoon, External Affairs Ministry spokesperson Randhir Jaiswal emphasised that talent mobility adds value to both economies of India and the US. He also highlighted that while it creates opportunities for Indians, it equally benefits US companies by providing access to cutting-edge talent, innovation, research, productivity, competitiveness, and job creation. The

spokesperson further stated that besides creating shareholder wealth in the US, this is an area of tremendous mutual benefit for the two countries.

Mr Jaiswal clarified that the US government's suspension of certain companies from the PERM programme does not, by itself, affect the validity of existing H-1B visas or the status of visa holders and their dependents. He said that the move could have some impact on the permanent residency or green card process for eligible employees of the affected companies.

**( Byte- Randhir Jaiswal)**

Responding to comments by US Vice President JD Vance on non-American workers, Mr Jaiswal said such descriptions are unwarranted and ignore the fact that Indian professionals in the US are highly educated. He pointed out that the history of US itself has been shaped by generations of immigration. He also stressed that resorting to terminology that carries painful historical and colonial legacy connotations is deeply offensive.

**( Byte- Randhir Jaiswal)**

**<><>Suparna/Anand/1748 hrs**

**SHAILESH::JATIN DP-I**
**09.10.2026**

**GIRIRAJ SINGH SURAT GUJARAT VISIT**

Union Textile Minister Giriraj Singh held a meeting with textile industrialists in Surat today, where local business leaders presented various representations. Mr. Singh also met with directors of India's leading viscose distributors and market developers. Discussions centered on technology adoption, employment generation, MSME growth, rural employment, and the future of man-made fibers. Additionally, participants explored the prospects of viscose filament yarn, its role in the broader textile industry, and sector development through innovation. Mr. Singh shared further insights during a media interaction in Surat.

**(BYTE: GIRIRAJ SINGH, UNION TEXTILE MINISTER)**

**<><><>PRAVESH ADIACHA / AHMEDABAD / MAIL /1402 HRS**

**SHAILESH DP-I 09.10.2026**

**IMD-WEATHER DAY**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall

accompanied with thunderstorms, lightning and gusty winds over Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow. Heavy Rainfall is also likely to prevail over South Interior Karnataka and Uttarakhand during the day. IMD said that Lakshadweep, Bihar, Andhra Pradesh, East Madhya Pradesh, Jharkhand, Odisha, West Bengal and Sikkim are also expected to witness thunderstorms, lightning and gusty winds today. Meanwhile, Konkan and Goa will experience hot and humid weather till tomorrow.

**<><>SAUMYA/1246 HRS**